# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 22 జనవరి2025

Digital Edition




## బలంగా దెబ్బ కొట్టిన ట్రంప్

ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ దేశానికి 47వ అధ్యక్షుడాయన. రాజధాని వాషింగ్టన్ డీసీలోని కేపిటల్ వన్ ఎరినా, రొటుండాలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటైంది.ఇందులో ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్- భారతీయులతో పాటు నాన్ అమెరికన్లందరికీ బిగ్ షాక్‌కు గురి చేసేదే. జన్మతః పౌరసత్వ హక్కును డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఆయన సంతకం సైతం చేశారు. తొలి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలోనే దీన్ని పొందుపరిచారంటే బర్త్ రైట్ సిటిజన్‌షిప్ (జన్మతః నాన్ అమెరికన్లకు లభించే పౌరసత్వం)పై ఆయన ఎంత వ్యతిరేకంగా ఉన్నారనేది అర్థం చేసుకోవచ్చు.నాన్ అమెరికన్లకు పుట్టిన పిల్లలకు జన్మతః పౌరసత్వ హక్కు ఎప్పుడు లభిస్తుందంటే- ఒకటి తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికైనా అమెరికా పౌరసత్వం ఉండాలి. రెండు- చట్టబద్ధమైన శాశ్వత చిరునామా ఉండాలి. మూడు- అమెరికా మిలటరీలో సభ్యుడైనా అయి ఉండాలి. దీన్ని అమలు చేయడంలో రాజ్యాంగబద్ధమైన సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.ప్రస్తుతం భారతీయ తల్లిదండ్రులకు అమెరికా జన్మించిన పిల్లలు.. హెచ్1బీ వీసాలు, గ్రీన్ కార్డులు లేదా ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోయినా అమెరికా పౌరసత్వాన్ని పొందుతారు. కొత్త నిబంధనల ప్రకారం- తల్లిదండ్రుల్లో ఒకరికి అమెరికా పౌరసత్వం ఉండాలి లేదా శాశ్వత నివాసి అయి ఉండాలి. అలాంటి దంపతులకు జన్మించిన పిల్లలు మాత్రమే పౌరసత్వం పొందుతారు.

## ఎంపీ ఈటల ఉగ్రరూపం



ప్రజా గొంతుక డెస్క్ పేదలను ఇబ్బందిపెడుతున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూములను కబ్జా చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఈటల రాజేందర్ ఒక్కసారిగా కోపంతో రగిలిపోయారు.ఇందుకు కారణమైన రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఉగ్రరూపంతో ఊగిపోయారు. అంతే చెంప చెల్లుమనిపించారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తావా అంటూ మండిపడ్డారు. దీంతో ఎంపీ ఈటల రాజేందర్ అనుచరులు సైతం ఆ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా పోచారంలో జరిగింది. ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం పోచారం మున్సిపాలిటీ ఏకశిలానగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతుండగావారంతా తమ గోడు వెళ్లబోసుకున్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు తమ భూములను కబ్జా చేస్తున్నారని...తమ భూముల్లో కట్టడాలు నిర్మిస్తే డబ్బులు చెల్లించాలని ఇబ్బంది పెడుతున్నారంటూ వాపోయారు. దీంతో కోపంతో రగిలిపోయిన ఎంపీ ఈటల రాజేందర్ సదరు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై చేయి చేసుకున్నారు. మళ్లీ రిపీట్ అయితే సహించేది లేదు అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు

## మహా కుంభమేళాలో పాల్గొననున్న ప్రధాని

ప్రజా గొంతుక డెస్క్ ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు.ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్రాజ్కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం.కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్ సైతం ప్రయాగ్రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.



## మాధవీలత, జేసీ మధ్య ముదురుతున్న వివాదం

ప్రజా గొంతుక డెస్క్ సినీనటి, బీజేపీ నాయకురాలు మాధవీలత, టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య న్యూఇయర్ సందర్భంగా మొదలైన వివాదం మరింత ముదురుతోంది.నూతన సంవత్సరం సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మహిళలకోసం ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేయడాన్ని మాధవీలత తప్పుపట్టారు. దీంతో ఆయన మాధవీలతను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు దుమారం లేపాయి.



## వాట్సాప్‌లో ఇన్‌స్టాగ్రామ్ తరహా ఫీచర్..!




ప్రజా గొంతుక డెస్క్ మెటాకు చెందిన ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ ను భారత్‌లో సుమారు 50 కోట్లకు పైగా ప్రజలు వినియోగిస్తున్నారు. భారీ సంఖ్యలో ఉన్న తన యూజర్ల కోసం వాట్సాప్ అనేక ఫీచర్లను లాంచ్ చేస్తోంది.తాజాగా వాట్సాప్ మరో సూపర్ ఫీచర్‌ను టెస్టింగ్ చేస్తోంది. ఆండ్రాయిడ్, యూజర్లకు కూడా అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ తరహా ఫీచర్ మరో ప్రముఖ ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ కలిగి ఉంది.గత వారం వాట్సాప్ కొన్ని ఫీచర్లను తీసుకొచ్చింది. డబుల్ ట్యాప్ రియాక్షన్, సెల్ఫీ స్టిక్కర్లను విడుదల చేసింది. అయితే తాజాగా వాట్సాప్ స్టేటస్ కు మ్యూజిక్ ను యాడ్ చేసుకొనేందుకు అవకాశం ఉండనుంది. ఫలితంగా స్టేటస్ మరింత ఆకట్టుకొనే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ తరహా ఫీచర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంది. ఈ వివరాలను వాట్సాప్ ఫీచర్ ట్రాకర్ వెల్లడించింది.ఫీచర్‌లో క్రియేట్ స్టిక్కర్ ఐకాన్‌ను ప్రెస్ చేసి సెల్ఫీ తీసుకోవాల్సి ఉంటుంది. అనంతరం పర్సనలైజ్డ్ స్టిక్కర్‌గా మారుతుంది. ఆండ్రాయిడ్ యూజర్లకు తొలుత అందుబాటులోకి తీసుకొచ్చింది. యూజర్లకు కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో ఇంటర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం



ప్రజా గొంతుక డెస్క్ ఇంటర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్ సూచనలతో ఇంటర్ బోర్డు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.ప్రభుత్వం అంగీకారం తెలిపితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించనుంది. రాబోయే బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్రంలో 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా, సుమారుగా 1.75 లక్షల మంది చదువుతున్నారు. ఈ కాలేజీలన్నీ కూడా దాదాపుగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లోనే ఉన్నాయి. దీంతో స్టూడెంట్స్ కాలేజీలకు దూరప్రాంతాల నుంచి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉంది. ఉదయాన్నే భోజనం తెచ్చుకునే వీల్లేని చాలా మంది విద్యార్థులు.. ఆకలితో కాలేజీ సమయం కంటే ముందే ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ఈ పరిస్థితి కారణంగా ఇంటర్ కాలేజీల్లో డ్రాపౌట్లు పెరిగిపోతున్నాయి. చాలా కాలేజీల్లో అటెండెన్స్ 50 శాతానికి మించడం లేదని విద్యాశాఖ అధికారులు గుర్తించారు.

# ప్రజా పాలన గ్రామసభ

పెద్దపులి నాగారం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 21 చిక్కిరి. శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 22- జనవరి-2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రజా పాలన గ్రామసభలో భాగంగా పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు స్పెషల్ ఆఫీసర్ వి. నవతా అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరుగును..... గ్రామసభల ద్వారా గతంలో ఇచ్చిన దరఖాస్తుల పరిశీలన, కొత్త అప్లికేషన్లు మరియు లబ్ధిదారులైనటువంటి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు ఉంటాయి..... మన పెద్దపులి నాగారం గ్రామంలో..... రేపు నిర్వహించబోయే ప్రజా పాలన గ్రామసభ లో, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, లబ్ధిదారుల గుర్తింపు మరియు కొత్తగా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఇట్టి అవకాశమును పెద్దపులి నాగారం గ్రామ ప్రజలందరూ.... సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ... పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ కార్యాలయం పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య తెలియజేయడం జరిగింది

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు.

**మెదక్ జిల్లా ఎస్పిడి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్.**

**ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)**




మంగళవారం మెదక్ జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారి ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పిరమిడ్ మరియు మల్టీ లేవలింగ్ మార్కెటింగ్ మోసల గురించి ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిఎస్పి .సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ "విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అని అన్నారు. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు %ఖ్రుఎవ ఎశీశీని%, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ఘుఘ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి" అని మెదక్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డిఎస్పీ, సుభాష్ చంద్ర బోస్ తెలిపారు.

# ప్రజా పాలన గ్రామసభ

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, లబ్ధిదారులకు అందజేసినట్లు మాజీ సర్పంచ్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కావలి దశరథ

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి. శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 22- జనవరి-2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రజా పాలన గ్రామసభలో భాగంగా పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు స్పెషల్ ఆఫీసర్ వి. నవతా అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరుగును.....మాజీ సర్పంచ్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కావలి దశరథ మాట్లాడుతూ....గ్రామసభల ద్వారా గతంలో ఇచ్చిన దరఖాస్తుల పరిశీలన, కొత్త అప్లికేషన్లు మరియు లబ్ధిదారులైనటువంటి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు ఉంటాయి..... మన పెద్దపులి నాగారం గ్రామంలో..... నిర్వహించబోయే ప్రజా పాలన గ్రామసభ లో, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, లబ్ధిదారుల గుర్తింపు మరియు కొత్తగా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఇట్టి అవకాశమును పెద్దపులి నాగారం గ్రామ ప్రజలందరూ.... సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ... పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంమాజీ సర్పంచ్, మాజీకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కావలి దశరథ తెలియజేశారు

# జిల్లాలో ముమ్మరంగా మున్సిపాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ.

**జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిది)**



మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మంగళవారం క్షేత్రస్థాయి గ్రామ సభలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 162 గ్రామ పంచాయతీలు,ప్రజా పాలన గ్రామసభ, 21 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతి, మున్సిపల్ వార్డుల ల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాభితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అభ్యంత రాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరకాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అట్టి వివరాలు రిజిస్టర్ లో నమోదు లు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర. ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరకాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతరాలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదువి పినిపించారు.ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# - నిరుద్యోగులకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న

-ఉద్యోగ రూపకల్పనలో ముందువరుసలో ఉంటా. -ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరికి కృషి.
-రాయికల్ పట్టభద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి. ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకే తాను పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం రాయికల్ మండలంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యోగ, నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఒక మంచి ఉద్దేశంతో తాను రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు.నిరుద్యోగులకు అండగా ఉంటూ,ఉద్యోగ రూపకల్పనలో ఉంటానని వెల్లడించారు.ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చేదోడు - వాదోడుగా ఉంటూ వారికి ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డుల మంజూరుకి కృషి చేస్తానని పేర్కొన్నారు.తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే వేతనాన్ని ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిరుపేద ఉపాధ్యాయులకు, నిరుద్యోగ పట్టబద్రుల సంక్షేమానికి వెచ్చిస్తానని వెల్లడించారు. విద్యారంగంలో అనేక మార్పులు తెచ్చిన తాను రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడి సృష్టిస్తానని వెల్లడించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ బాలె శేఖర్, కైరం సత్యం, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,మచ్చ గంగాధర్, నిఖిల్ కుమార్, లలిత, నివేదిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మగ పుచ్చకాయ.. ఆడ పుచ్చకాయ.. ఏది కొనాలి.!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టపడి తినగలిగే పండు పుచ్చకాయ.ఈ పండును వేసవి కాలంలో పిల్లలు మరియు పెద్దలు ఇద్దరూ ఎక్కువగా తింటారు. ఈ వ్యాసంలో, చాలా మందికి తెలియని పుచ్చకాయ గురించి ఒక కథను మనం చూడబోతున్నాం.పుచ్చకాయ కొనేటప్పుడు, చాలా మంది పండు పెద్దదా కాదా అనే దాని ఆధారంగా తరచుగా కొంటారు.అయితే, పుచ్చకాయలు రెండు రకాలుగా విభజించబడ్డాయని చాలా మందికి తెలియదు: పుచ్చకాయలో మనం పొడవాటి మరియు గుండ్రని ఆకారంలో ఉన్న పుచ్చకాయను చూశాము. వాటిలో పెద్ద సైజు, పొడవాటి పండ్లను ఎక్కువగా ఎంచుకుంటాం. అది మగ పుచ్చకాయ పొడవు. ఆడ పుచ్చకాయ గుండ్రంగా మరియు గోళాకారంలో ఉంటుంది. సాధారణంగా మనం ఎంచుకునే పొడవాటి పండ్లు కాస్తంత రుచిగా ఉంటాయి. ఆడ పండు మరింత రుచిగా ఉంటుంది.ఆడ పుచ్చకాయలు సరిగ్గా గుండ్రంగా ఉంటాయి మరియు తియ్యగా రుచిగా ఉంటాయి. ఇది తెలియని చాలా మంది పెద్దవిగా, తక్కువ తీపిగా ఉండే మగ పుచ్చకాయలను కొనుగోలు చేస్తారు.అలాగే, పుచ్చకాయ కొనేటప్పుడు ఇవన్నీ గుర్తుంచుకోండి. పుచ్చకాయ కాండం ఎండిపోయి ఉంటే, ఆ పండు పండిందని అర్థం. కాండం ఆకుపచ్చగా ఉంటే, అది ఇంకా పూర్తిగా పండలేదని అర్థం. చాలా మంది పుచ్చకాయ మీద గోధుమ రంగు, వెబ్ లాంటి గీతలు ఉంటే, పండు పాడైపోయిందని భావించి కొనరు. కానీ అది అత్యంత ఆరోగ్యకరమైన పండు అని ఎవరికీ తెలియదు. కాబట్టి ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండి పుచ్చకాయ కొనండి.

# పెద్దతూప్ర తాండలో ప్రజాపాలన కార్యక్రమం

ప్రజా పాలనలో పాల్గొన్న ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




శంషాబాద్ మండలం పెద్దతూప్ర తాండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డుల కోసం అబ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.మాజీ ఎంపీపీ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు అందించాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు రాంజా నాయక్, సీనియర్ నాయకులు వర్త్యా నాయక్, గ్రామస్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.సభలో ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.

## ఉద్యమ నాయకుడు ఎమ్మెల్సీ కోదండరాం ను కలిసిన. జేఏసీ నాయకులు

హైదరాబాద్ జనవరి 21 తార్నాక ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాంను. మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో కలసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. ఈ సందర్భంగా కోదండరా%శీ%. మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉందని ఉద్యమకారులకు న్యాయం జరుగుటకు తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి చంద్రప్రసాద్ అంజలి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

హైదరాబాద్ జనవరి 21 ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ప్రొఫెసర్ కంచి ఐలయ్య అన్నారు మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ప్రొఫెసర్ కంచి ఐలయ్య ను కలసి మెమోరండం ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి రాష్ట్ర నాయకులు చంద్రప్రసాద్ అంజలి తదితరులు పాల్గొన్నారు

## గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



హైద్రాబాద్ లో భారత బ్యాడ్మింటన్ దిగ్గజం నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా,లక్ష్మీ నివాస్ పుల్లెల గోపీచంద్ తో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మరియు యువతకు క్రీడా శిక్షణ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంత యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, వారి జీవితాలను మార్చడంలో క్రీడల పాత్రను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఊదరి రఘు ముదిరాజ్, ఏ. సంపత్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగూరి కుమార్‌ను వారి కార్యాలయంలో టీఎస్ఎస్ఓ (తెలంగాణ సామాజిక స్టూడెంట్స్ ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, యూనివర్సిటీ అభివృద్ధి, తెలంగాణ విద్యార్థుల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. విద్యార్థులకు ఉత్తమమైన విద్యా వాతావరణం అందించడంపై, యూనివర్సిటీ మౌలిక సదుపాయాల మెరుగుదల, మరియు పునర్నిర్మాణానికి సంబంధించి అనేక ప్రాధాన్యత అంశాలు ప్రస్తావించబడ్డాయి. విద్యార్థుల ప్రాతినిధ్యం యూనివర్సిటీ పరిపాలనలో పెంచడం,స్కాలర్‌షిప్‌లు,హాస్టల్,సదుపాయాలను,మెరుగుపరచడం,తెలంగాణ విద్యార్థుల సమస్యలను,పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటి అంశాలను వీసీ దృష్టికి తీసుకెళ్లారు. వీసీ ప్రొఫెసర్ మొలుగూరి కుమార్ విద్యార్థుల అభ్యర్థనలను ఆత్మీయంగా ఆలకించారు. యూనివర్సిటీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారు. ఈ సమావేశం విద్యార్థుల సంక్షేమానికి దోహదపడటమే కాకుండా, యూనివర్సిటీ అభివృద్ధి దిశగా ముందడుగు పడినట్టు టీఎస్ఎస్ఓ ప్రతినిధులు,అభిప్రాయపడ్డారు.





## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా, పథకాలు నిరంతర ప్రక్రియ కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి

అర్హులైన అభ్యర్థుల గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు.. ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు



## చతిస్గడ్ లో మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లి న అటవీ ప్రాంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని అటవీ ప్రాంతం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లి పోయింది. తెల్లవారుజామున భద్రతా బలగాలకు.. మావోయిస్టు లకు మధ్య జరిగిన కాల్పు ల్లో 12 మంది మావోయి స్టులు చనిపోయినట్టు తెలుస్తుంది. భీకర కాల్పుల తర్వాత భద్రతా బలగాలు గాలిం చగా 12 మంది మావోల మృతదేహాలు దొరికాయి. అయితే, గరియాబాద్ డీఆర్ జీ, ఒడిశా ఎస్ ఓజీ దళాలు కూంబింగ్ ఆపరే షన్ లో పాల్గొన్నాయి. మరణించిన మావోయిస్టు లను గుర్తించే పనిలో భద్రతా సిబ్బంది ఉంది. అయితే, చనిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల ఘటనలో ఒక జవాన్ తీవ్రంగా గాయపడగా. అతడ్ని చికిత్స కోసం హెలికాపర్ట్ లో రాయపూర్ కు తరలించారు. గాయపడ్డ జవానును ఆసుపత్రిలో చేర్పించి ట్రీట్మెంట్ అందిస్తున్నామని, పోలీస్ అధికారులు తెలిపారు. మరోవైపు ఇంకా మావోల కోసం సెర్చ్ ఆప రేషన్ కొనసాగిస్తున్నారు.

## గుంతలుగా ఉన్న రోడ్డును సొంతం నిధులతో మట్టితో పూడ్చిన మునుకుంట్ల వెంకటేశం గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామం నుండి ఏనగండి తండా వరకు ఉన్న కంకర రోడ్డు వలన రెండు గ్రామాల ప్రజలకు. రైతులకు మరియు తండా వాసులకి గత 10 సంవత్సరాల నుండి బాధ పడుతున్న గ్రామ ప్రజలకు ఇబ్బంది కలవకుండా గమనించిన మునుకుంట్ల వెంకటేశం గౌడ్ మట్టిని పోయించడం జరిగింది. అలాగే. దేవులమ్మ నాగారం నుండి పీపల్ పహాడ్ గ్రామం వరకు గుంతలుగా ఉన్న రోడ్డుపై మట్టిని పోయించినారు. ఇందుకు కావలసిన ఖర్చులను తను సొంత డబ్బులు పెట్టి గ్రామ ప్రజల శ్రేయస్కరం కోసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు పూలనగారి రమేష్. బిజెపి మాజీ అధ్యక్షుడు ఉడుగు యాదయ్య. తొర్పునూరి రంజిత్ కుమార్ మాధగోని గాల్లయ్య. సిదుగుళ్ల యాదయ్య నూనె సహదేవ్. ఎర్ర ఉపేందర్ .తదితరులు పాల్గొన్నారు.



## విఓఏ కి తోటి విఓఏ ల ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి ప్రజా గొంతుక



ఈరోజు మాడుగుల మండలం (వి ఓ ఏ )ల సిబ్బంది అవురుపల్లి గ్రామం కిన్నెరి లక్ష్మయ్య గారి భార్య సైదమ్మ13/01/2025, చనిపోవడం కారణంగా మాడుగుల మండల (వి ఓ ఏ)ల యూనియన్ తరపున లక్ష్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయంగా 15200/–రూపాయలు అందజేయడం జరిగింది, పాల్గొన్నవారు, మండల అధ్యక్షులు కట్ట, ఈశ్వర్, శ్రీను, పాపయ్య, లింగయ్య, శ్రీను, సీత పెద్దయ్య ,మహేష్ పాల్గొన్నారు

## దివిస్ సహకారంతో విద్యార్థులకు స్టడి మెటీరియసల్ పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం జడ్పిహెచ్ఎస్ కొయ్యలగూడెం పదవ తరగతి విద్యార్థులకు డిసిఇబి యాదాద్రి భువనగిరి వారు దివిస్ కంపెనీ ఆర్థిక సహకారంతో ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దివిస్ కంపెనీ వారు ఆర్థిక సహకారంతో అందించిన ఈ స్టడీ మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు అట్లాగే దివిస్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోతుగంటి వీరాచారికి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 21) సూర్యాపేట:



తేదీన మంగళవారం విజయవాడలోని శ్రీ కౌత పూర్ణనంద్ విలాస్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఫోరం వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి రచయిత సామాజిక కార్యకర్త పోతుగంటి వీరాచారిని తెలుగు కీర్తి ప్రతిభా జాతీయ పురస్కారంతో డాక్టర్ కత్తిమండ ప్రతాప్,కొల్లి రమావతి శ్రీమతి ఈశ్వరి భూషణం,డాక్టర్ పార్థసారథి గార్ల చేతిలో మీదుగా ఘనంగా పూలమాల, శాలువాతో సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్త పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తనకు పురస్కారాన్ని అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ గ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయకన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం లకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వీరా చారిని సాహితి మిత్రులు, శివరాత్రి వెంకన్న కాశీ నాగార్జున చారి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని

జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)



:నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సుమారు 17541 ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన పి.ఆర్.సి 7 నెలల ఏరియర్స్ ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలో అవుతున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే పరిష్కరించాలని, నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు సమయానికి అందకపోయినా ప్రజాసేవలో ముందుగా నిలిచి సేవలు అందిస్తున్నామని మరి అలాంటి ఉద్యోగులందరికీ కనీస వేతనాలు కొత్త జీవో ను విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్. హెచ్. ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఉద్యోగులందరూ డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా రిక్రూట్మెంట్ అయినా వారిని రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# ఎన్నికలు వస్తున్న వేల కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకం

కౌన్సిలర్ తిరుమల సదానందం ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తోంది..మరి 6 గ్యారెంటీల సంగతి ఏంటి అని నర్సంపేట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ తిరుమల సదానందం అధికారులను అడిగారుగత సంవత్సరం కిందనే ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు అంటూ సభలు పెట్టి దరఖాస్తులు స్వీకరించారు.మరి నీటికి సంవత్సర కాలం గడిచింది.. దరఖాస్తులు ఎటుపోయాయి.. అటీ దరఖాస్తులన్నీ తుంగలో తొక్కి కాలయాపన చేస్తూ నేటికీ 13 నెలలు కావస్తుంది.. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇంద్రమ్మ ఇండ్ల సంఖ్య 426 మంది.. దీంట్లో ఎంతమందికి ఎలిజిబిలిటీ వచ్చింది ఎంతమందికి ఇల్లు ఇస్తున్నారు అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 33 మందికి గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు అయ్యాయి కలెక్టర్ సాంక్షన్ కూడా చేయడం చేశారు మరి వారిలో కొంతమంది అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నారు.మరి వాటి సంగతి ఏంటి అని అధికారులను నిలదీయడం జరిగింది.. వాటి గురించి మాకు ప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం లేదు అంటూ అధికారులు సమాధానం ఇచ్చారుత్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు వస్తున్న వేల కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపి..వార్డు సభలు అని ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టి.. ప్రజల దృష్టిని మర్లించడానికే ఈ సభలు అని అన్నారు..అర్హులైన పేదలందరికీ న్యాయం జరగాలని.. ఇద్దరు ముగ్గరికి ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం అని అన్నారు

# కేశంపేట పి.హెచ్.సి.లో నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రోగ్రామ్‌ను సందర్శించిన డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

రంగారెడ్డి జిల్లా,ప్రజా గొంతుక బ్యూరో



కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రోగ్రామ్‌ను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి సడన్ విసిట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పి.హెచ్.సి.లోని ఓపీ సేవలను పరిశీలించి, అందుబాటులో ఉన్న వైద్య సేవల గుణాత్మకతను తనిఖీ చేశారు.ఆసుపత్రిలో కాన్పు పేషంట్లను కలుసుకుని తల్లి బిడ్డల క్షేమం గురించి తెలుసుకున్నారు. డాక్టర్ నికితకు మరియు స్టాఫ్ నర్స్‌కు ఆసుపత్రి కాన్పుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య రిజిస్ట్రేషన్ వివరాలను తనిఖీ చేసి, తగిన మార్గదర్శకాలను అందించారు.అసెంబ్లీ చేసిన ఆశ కార్యకర్తలతో మాట్లాడి, గ్రామాలలో బీపీ, షుగర్ పేషంట్లకు రెగ్యులర్‌గా మందులు అందజేయాలని సూచించారు. అబాకాడు స్క్రీనింగ్ అందరికీ పూర్తిచేయాలని తెలిపారు. హై రిస్క్ గర్భవతులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నార్మల్ కాన్పులు లికేశంపేట పి.హెచ్.సి.లికి పంపాలని తెలిపారు.గర్భవతులను ఎర్లీగా గుర్తించి, వారికి పోషకాహారం గురించి అవగాహన కల్పించాలని ఆశలకు తెలియజేశారు. ఈరోజు కార్యక్రమంలో 64 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 15 మందికి రక్తనమూనాలు సేకరించి హైదరాబాద్ టీ హబ్‌కు పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత, సంధ్య, రతన్లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఎంపీహెచ్వోలు ఉపేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మెర్సిలిన్, డీఈఓ హనుమంతు, రవి కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేశంపేట్ పి హెచ్ సి నీ సందర్శించిన డాక్టర్ విజయలక్ష్మి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి. ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రోగ్రామును డాక్టర్ వి. విజయలక్ష్మి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భనలో ఆమె పలు ముఖ్య అంశాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపీ సేవలను ఆమె పరిశీలించారు.ఆసుపత్రిలో ప్రసవమైన తల్లులను కలసి, తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి ఆరా తీశారు.స్టాఫ్ నర్స్ మరియు వైద్యాధికారులు డాక్టర్ నికితకు ఆసుపత్రి కాన్పులను పెంచడం కోసం ప్రోత్సహించారు.ఆరోగ్య రిజిస్ట్రేషన్లను స్వయంగా పరిశీలించారు.ఆశ వర్కర్లకు బీపీ, షుగర్ పేషెంట్లకు గ్రామాల్లోనే మందులు అందించేలా చూడాలని సూచించారు.హై రిస్క్ గర్భిణులను కాకుండా, సాధారణ ప్రసవాల కోసం రిఫరల్‌ను కేశంపేట కేంద్రానికి పంపాలని తెలిపారు.గర్భిణులను తొందరగా గుర్తించి, పోషకాహారం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో 64 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించగా…15 మంది రక్త నమూనాలు సేకరించి హైదరాబాద్ టీ–హబ్‌కి పంపించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు..డాక్టర్ నికిత, సంధ్య, రతన్లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంపీహెచ్వోలు ఉపేందర్రెడ్డి, నరసింహారెడ్డి, మెర్సిలిన్, డీఈఓ హనుమంతు, రవి కుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజా గొంతుకు ప్రతినిధి :శాయంపేట (జనవరి 21)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారి పేట గ్రామంలోప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో ఆ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి ఈ నాలుగు పథకాలను ప్రారంభించనున్నదని,పథకాల అమలులో భాగంగా ఈరోజు నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను,ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలన్నారు. ఒకవేళ దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే ఇప్పుడు మళ్ళీ దరఖాస్తు పెట్టుకునే అవకాశం ఉందన్నారు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు అధికార దాహంతో గుట్టలు క్రషర్ల వల్ల స్కూలు ఇండ్లు రేకుల ఇండ్లు పగిలిపోవడం జరిగిందన్నారు రోడ్డుపై గ్రామ ప్రజలు ధర్నాలు చేయడం జరిగిందన్నారు ఇలాంటి వారు మళ్లీ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు ప్రజా ప్రభుత్వంలో కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో హరిచంద్ర, ఏవో గంగాజమున, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల,జనవరి,22, 2025:




ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్ధిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ–సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే–అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమంలో మహిళలు అందరూ భాగస్వామ్యం కావాలి,

సావిత్రిబాయి పూలే అభినందన సభలో బీసీ నాయకులు పిలుపు. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా






బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కాలేజీలో 2025 సంవత్సరానికి గాను సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలైన అలేఖ్య ఆడెపు శ్యామల గార్లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులైన వడ్డేపల్లి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీ ఉద్యమంలో మహిళల పాత్ర ఉండాలని, చట్టసభలలో మహిళల రిజర్వేషన్ కూడా సాధించాలని, సమాజంలో సగభాగమైన స్త్రీలను కూడా సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో ఎదగనియ్యవాలని, కేంద్ర ప్రభుత్వము తీసుకోవస్తున్న చట్టసభల్లో మహిళ బిల్లులో కూడా బీసీ మహిళల శాతం ఎంతో తేల్చాల్సిన అవసరం ఉన్నదని కూడా, దేశవ్యాప్త కుల జనగణలో, బీసీలకు అన్యాయం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని, బీసీలలో ఆత్మగౌరవం కాపాడడం కోసం చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ చేయాలని బీసీ రాజ్యాధికారం కోసం జరుగుతున్న ఉద్యమంలో మహిళలు కూడా కలిసి రావాలని, న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న , సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల పైన పోరాటం చేస్తు, ఉస్మానియా యూనివర్సిటీలో బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాల పైన పోరాటం చేసిన అడ్వకేట్ అలేఖ్య కి మీ అవార్డు రావడం చాలా సంతోషదాయకమని, అదేవిధంగా రాజకీయరంగంలో , మరియు తన వృత్తి ధర్మమైన నర్సువృత్తులో కూడా సమాజంలో, మంచి ప్రతిభ కనబరిచిన 2014 నుండి బీసీ ఉద్యమంలో పని చేసిన శ్రీమతి ఆడపు శ్యామల గారికి ఈ అవార్డు రావడం సంతోషదాయకం అని అన్నారు. ఈ స్ఫూర్తితోనే సమాజంలో మహిళలు ఎదిగి బీసీ ఉద్యమంలో కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డాక్టర్ రఘునందన్ , సీనియర్ అడ్వకేట్ బీసీ సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న , మాజీ మార్కెటింగ్ చైర్మన్, పల్లె భూమేష్ , గౌడ సంఘం నాయకులు, రాజేశ్వరం గౌడ్, బీసీ జేఏసీ నాయకులు గుమ్ముల శ్రీనివాసు, గజ్జెల్లి వెంకటయ్య వివిధ రంగంలో ఉన్న బీసీ నాయకులు అడ్వకేట్ నటేశ్వర్ గోపతి లక్ష్మణ్, వేముల మల్లేష్, ఎండి లతీఫ్, పెద్దల చంద్రకాంత్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ఇందల్ రాథోడ్ , ఓయూ జేఏసీ నాయకులు చర్ల వంశీ , రాళ్ల బండి రాజన్న, రామగిరి రాజన్న చారి, మెంద మల్లేష్ యాదవ్, బండి రాజలింగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా,పథకాలు నిరంతర ప్రక్రియ కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ,అగ్రికల్చరల్ ఏఓ,ఏపీవో మల్లికార్జున్,కార్యదర్శి హర్షద్,ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు గ్రామంలో అర్హులైన అభ్యర్థులు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా,పథకాలు నిరంతర ప్రక్రియ అని సూచించారు.కాబట్టి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు.ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం నాలుగు పథకాలను 26 నాడు ప్రవేశ పెట్టె లబ్ది దారుల పేర్లు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాల్విడ్ విఠల్ నాయక్,మాజీ సర్పంచ్ బాలయ్య, హన్మంతు,లక్ష్మయ్య,కొండయ్య,గ్రామ ప్రజలు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ సింగిల్ విండో వైస్‌చైర్మన్‌సంగానిజనార్ధన్

పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన సుమారు నాలుగు వందల మంది ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:





కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడేలా కృషి చేస్తుందని పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బాలెంల గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ సంగాని జనార్ధన్ ఆధ్వర్యంలో సుమారు నాలుగు వందల మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు, ఆ పార్టీ కి రాజీనామా చేసి పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో బాలెంల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధిగా అమలు చేస్తుందని చెప్పారు.పటేల్ రమేష్ రెడ్డి నాయకత్వంలో బాలెంలగ్రామంఎంతో అభివృద్ధి చెందిందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు.మన గ్రామంలో పుట్టి, ముప్పై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, సర్పంచ్ గా అవకాశం ఇచ్చారని మీ ఆశీర్వాదం తో రాష్ట్ర నాయకునిగా ఎదిగానని ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వేస్తే గెలిచే వాడినని తెలిపారు.ఇంత ఎదగటానికి మీరిచ్చిన బలమేనని పేర్కొన్నారు.పేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బాలెంల గ్రామానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయల తో నిర్మించుకునేలా, అర్హులైన వారికి రేషన్ కార్డులు, భూమి లేని వారికి,భూమి సేద్యం చేసే రైతులకు రైతు భరోసా, ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో అవకాశం కల్పించిన అందరికీ జీవిత కాలం రుణ పడి ఉంటానని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో ప్రజలకు చేసింది ఏమి లేదని, గ్రామం అభివృద్ధి కి నోచుకోలేదని దుయ్యబట్టారు. గ్రామంలో పటేల్ రమేష్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, శ్రీవిద్య జ్యోతి కర్ణాకర్, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు గట్టు శ్రీను, ఫరూఖ్, బైరబోయిన శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రమేష్ నాయుడు, రహీమ్ తుల్లా, ఉప్పల శ్రీనివాస్, మారేపల్లి ప్రభాకర్, శివరాత్రి బుచ్చిరాములు, ఆలకుంట్ల మల్లయ్య, రూపాని రమేష్, విద్యాసాగర్, నరసింహారెడ్డి, మామిడి మల్లయ్య, లక్ష్మ య్య, ఓర్సు లింగయ్య, పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు..

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



బెల్లంపల్లి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 4 పథకాల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు నియోజకవర్గంలోని 7 మండలాల్లో మున్సిపాలిటీ పట్టణం పరిధిలో గ్రామ సభ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోస రైతు భరోస నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారుఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారుపథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారునేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారుదీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారుగత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారుపేదలకు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు

# ప్రగతి పథంలో ఎనిమిదవ వార్డు..

పల్లె దవఖాన ప్రజలకు అందుబాటులో. గల్లీ సిసి, రోడ్లు డ్రైనేజీలు, ఇంటింటికి నీటి సరఫరా.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదో వార్డు ప్రగతి పథంలో దూసుకెళ్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు లో ఎటు చూసినా సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంటింటికి నల్ల కలెక్షన్ తో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అనువైన వార్డుగా జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డు దర్శనమిస్తుంది. ప్రజలకు ఎలాంటి అనారోగ్యానికి గురైన కానీ పల్లె దవఖాన ఎనిమిదో వార్డులో మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తున్నారు. అలాగే ఉన్న సౌకర్యాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ప్రత్యేక చొరవ చూపించి కోటి 50 లక్షలతో వార్డు అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టి మళ్లీ తాగునీటి సౌకర్యం కోసం కోటి రూపాయలతో వాటర్ నిర్మాణం చేపట్టారు. జమ్మికుంటలో ఉన్న 30 వార్డులకు దీటుగా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని స్థానికులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ను వివరణ కోరగా జమ్మికుంట మున్సిపాలిటీగా 2014 లో ఏర్పడినప్పటి నుండి కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎప్పటికప్పుడు స్థానిక అధికారుల సహకారంతో చర్చించి నా వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా ఇది 10 సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని వారు తెలిపారు. నాకు సహకరించిన అధికారులకు వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాడని రానున్న రోజుల్లో మా వార్డులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ప్రజలకు అనుకూలంగా ఉండే పనులను చేపడతామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి

/ప్రజా పాలన వార్డ్ సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




ప్రజా పాలనలో భాగంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఈ రోజు నుంచి వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గౌరవ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల పట్టణ కేంద్రంలో వివిధ వార్డులో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన వార్డు సభలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుమాట్లాడుతూ.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. 1) రైతు భరోసా2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా3) రేషన్ కార్డులు4) ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ,తేదీ:- 21-01-2025, నుండి 24-01-2025, వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది కావున అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ లీడర్లందరూ సమన్వయం చేసుకుంటూ వార్డు సభలను విజయవంతం చేయగలరు ముఖ్యంగా మున్సిపల్ అధికారులు అందరు కూడా వార్డు సభలను దగ్గర ఉండి నడిపించాలి ప్రజల ఎవ్వరు కూడా అపోహలను,బి ఆర్ ఎస్ పార్టీ చేసే అసత్యాలను నమ్మవద్దు,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా వార్డు సభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చు ఎవ్వరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని అందరికీ తెలియాలి మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను మర్చి పోవద్దు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, విజయలక్ష్మి బాలరాజు, షాది ఖానా చైర్మన్ కరీం, చోటే బాయ్, ఊడుగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నందుకు 9000 వేలు సాయం

డీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలంలోని చెల్లాపూర్ గ్రామం కొండ అనంతయ్య మరణించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 9000 వేలు ఆర్థిక సాయంగా అందించడం జరిగింది.డీసీసీబీ డైరెక్టర్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడు అనంతయ్యకు వ్యవసాయ కోపరేటివ్ బ్యాంకులో ఖాతా ఉండటం చేత తన భార్యకు తక్షణసాయంగా అంత్యక్రియలకు 9,000 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మానవత్వ హృదయంతో డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,తన వంతు సాయంగా 5000 రూపాయలు తక్షణసాయంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు,కుమ్మరి స్వామి,కార్యదర్శి గోపాల్ నాయక్,కొండా కిష్టయ్య,లాలయ్య, అమృతయ్య,మాజీ ఎంపిటిసి ఆనందం,మార్కెట్ డైరెక్టర్లు నాగని ఎల్లయ్య,భరత్ రెడ్డి,సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్ పి.బాలకృష్ణ,దొమ్మ వెంకట్ తదితరులు ఉన్నారు.

# హెల్మెట్ ధరించండి, ప్రాణాలను కాపాడుకోండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. కూనవరం రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది.”నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా” అనే సందేశంతో, హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది”నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా” అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖాస్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు శ్రీ వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఎంపీ ఫోటో లేదని నిరసన తెలిపిన నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 21:

మెదక్ జిల్లా శివంపేట మండలం పిలుట్ల గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ వద్ద పెట్టిన ఫ్లెక్సీ లో నర్సాపూర్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా ఎంపీ భారతీయ జనతా పార్టీ మాధవనేని రఘునందన్ రావు ఫోటో ప్రోటోకాల్ పాటిచ్చినందుకు నిరసనగా గ్రామంలోని టిఆర్ఎస్ మరియు బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇకనైనా ఈ అరాచక కాంగ్రెస్ పాలన తీరును మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.




## ఘనంగా సుధాకర్ జన్మదినవేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోగిల సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేకులు కాకుండా అనాధ ఆశ్రమంలో పిల్లలకు వృద్ధులకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష,ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్,సౌరం ప్రభాకర్,సౌరం రాజు, దామెర జాన్సన్. తదితరులు పాల్గొన్నారు



## పిలట్ల గ్రామంలో గ్రామ సభ హాజరైన గ్రామ ప్రజలు రాజకీయ పార్టీలు నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్,జనవరి 21 :

మెదక్ జిల్లా . శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.అలాగే గ్రామసభలో మన గ్రామానికి వచ్చినటువంటి పథకాల గురించి ఆర్డీవో గారు డిటి ఎమ్మార్వో గారు ఏఈఓ అగ్రికల్చర్ మౌనిక,గ్రామపంచాయతీ సెక్రటరీ పలు అంశాలపై కొత్త రేషన్ కార్డుల గురించి మరియు ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు వచ్చినటువంటి కుటుంబాల గురించి మరియు రైతు భరోసా గురించి క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,గుల్లయ్య గారి రాములు,బండారి కిష్టయ్య,కమ్మరి సురేష్,గాండ్ల ఆంజనేయులు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు,కమ్మరి సురేష్, చింత స్వామి, బొంది శ్రీనివాస్ గౌడ్,బుర్ర మురళి గౌడ్, సంద్ర లక్ష్మయ్య,కుమ్మరి నాగరాజు,పిల్లి మధు, కానుకుంట నర్సింలు,తదితరులు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామ సభ విజయవంతం చేయడం జరిగింది.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించాలి : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 21 (ప్రజాగొంతుక):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మంగవరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్ లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అంతేకాకుండా ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇచ్చారు.





## జాతీయ కాపు సంఘం,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా తిరుమనాథం సురేష్ నియామకం.

ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

తిరుమనాథం సురేష్,దిల్?సుఖ్?నగర్, హైదరాబాదు, తెలంగాణ, జాతీయ కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా 21-01-2025 వ తారీఖున జాతీయ కాపు సంఘం కార్యాలయం లో నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కర్ణ మురళీ కృష్ణ నాయుడు ఉత్తర్వులు జారీచేసారు.సంఘం బాధ్యతలు స్వీకరించిన అనంతరం తిరుమనాథం సురేష్ మాట్లాడుతూ.జాతీయ కాపు సంఘం,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నన్ను నియమించిన జె.కె.ఎస్. అధ్యక్షులు కర్న మురళీకృష్ణ నాయుడు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బసవ చిన్నబాబు కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటూ కాపు కులములోని అన్ని వర్గాలను సమైక్యపరిచి రాజకీయంగా, సామాజికంగా కాపు జాతి అభివృద్ధికి పాటు పడుతానని నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయనని తెలియజేసుకుంటున్నాను,వారు తెలియపరిచారు.

# పత్రికా ప్రకటన

## వర్జినల్ పాస్‌పోర్ట్ మిస్సయినది

## ప్రజా గొంతుక / శంషాబాద్ ప్రతినిధి

నేను, దువ్వూరి గీతంష్, తండ్రి దువ్వూరి కుమార్ రెడ్డి , వయస్సు సుమారు 21 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, ఆర్ /ఓ . ఇంటి నెంబర్ : 4-6, సుచిర్ ఇండియా టింబర్‌లీఫ్, సతంరాయ్ గ్రామం, శంషాబాద్ మండలం, రంగా రెడ్డి జిల్లా, తెలంగాణ-500052, భారతదేశం, గంభీరంగా ప్రమాణం చేస్తూ కింది విషయాలను ధృవీకరిస్తున్నాను:

1. ఈ అఫిడవిట్‌లోని వాస్తవాలు నాకు పూర్తిగా తెలుసునని నేను ఇక్కడ డిపోనెంట్‌గా సమర్పిస్తున్నాను.
2. నేను నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం. %వీ% 9972604, 20-01-2025 తేదీ, సుమారు 02:20 %ూ.వీ% సమయంలో శంషాబాద్ బస్టాండ్ ఆవరణలో, ఫోటోకాపీలు తీసుకుంటున్నప్పుడు కోల్పోయినట్లు సమర్పిస్తున్నాను. నేను ఎంత ప్రయత్నించినా, నా పాస్‌పోర్ట్ ట్రేస్ చేయలేకపోయాను. అది తిరిగి దొరకదు.
3. నేను %ూా.ూ.ూా, =+×ూా% పోలీస్ స్టేషన్, శంషాబాద్ గారిని, దయచేసి నా పాస్‌పోర్ట్ నం. %వీ% 9972604 ను కనుగొని, వీలైనంత త్వరగా నాకు అందజేయమని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను.
4. నా జ్ఞానం మరియు నమ్మకం మేరకు పైన పేర్కొన్నది నిజం మరియు సరైనదని నేను ధృవీకరిస్తున్నాను.

స్థలం: శంషాబాద్
తేదీ: 21-01-2025
డిపోనెంట్ సంతకం
(దువ్వూరి గీతంష్)
మొబైల్ నంబర్: 7702291193

# తేది: 21.01.2025

కొండ మల్లేపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి

ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా అపార్ ఐడి గేనేరేట్ చేసుకోవాలని మండల విద్యాధికారి అర.నాగేశ్వర్ రావ్ గారు అన్నారు,, మండల పరిధిలో ఉన్న అన్ని యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, రేసిడేన్షియల్స్ ఆశ్రమాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి వారి పూర్తీ వివరాలను అడ్మిషన్, అదార్ కార్డు లను పరిశీలించి రెండిటిలో వివరాలు ఒకేలా ఉండేలా ధ్రువికరించుకుని తదుపరి తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రాలు తీసుకునినా తదుపరి మాత్రమె అపార్ ఐడి జేనరేట్ చేయాలని, తదుపరి విద్యార్థులు ఉన్నత విధ్యనబ్యసించే క్రమములో అపార్ ఉపయోగకరంగా విద్యార్థులకు అందిస్తుంది అని ఈరోజు నిర్వహించిన అవగాహన సమావేశములో ప్రధానోపాధ్యాయుల తెలియచేయడము జరిగింది. ఈ కార్యక్రమములో అర.నాగేశ్వర్ రావ్, మారం శివ శంకర్ జమీర్ హుస్సేన్ దారం శ్రీనివాస్, స్వాతి పాల్గొని అపార్ ఐడి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది సిన సమావేశములో పేర్కొనడం జరిగింది.



## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి సమయం పట్టేదని , ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని ఈ ధ్రపత్రాలను కలెక్టరేట్లోని (ఐ.డి.ఓ. సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

డీసీసీ ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డికుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో చాపల రాజేష్ అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ పండు ద్వారా చెక్కును పంపిణీ చేసిన డిసిసి ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు రావడం గొప్ప విషయం అన్నారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడు,మాజీ ఎంపీటీసీ చిలిమిళ్ల ఆనందం,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,కాకి నరహరి పాల్గొనడం జరిగింది.

## కొండమల్లేపల్లి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ఈఓ గారికి ప్రతి పత్రం అందజేసిన శివాజీ ఉత్సవ సమితి



రోజుకు వేలమంది ప్రయాణం చేసే నిత్యం రద్దీగా ఉండే కొండమల్లేపల్లి పట్టణం లో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం పెట్టాలని శివాజీ ఉత్సవ సమితి నిర్ణయించుకుని ఈరోజు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ఈవో గారికి ఇట్టి విగ్రహ నిర్మాణానికి స్థలం మరియు అనుమతి కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది హైందవ సమాజాన్ని ఏకం చేసి హిందుత్వం కోసం పోరాటం చేసిన శివాజీ మహారాజ్ గారి విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్క హిందువు పార్టీలకతీతంగా కులాలకతీతంగా సానుకూలంగా స్పందించి సహకరించగలరని ఉత్సవ సమితి కోరింది ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ శేఖర్ యాదవ్, శ్రీను, మల్లేష్, దాసు, లింగం, భరత్,సాయి,సురేష్, అనిల్,నాని,కిరణ్, శంకర్, బన్నీ,యాదయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు..మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలోని మక్కపల్లి, పోచంపల్లి, పాల్వాయి, మైలాపురం, చేపూర్, కోయగూరోనిబావి, జూనుతుల, ఆమలూర్, బొల్లారం గ్రామాలలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అందనివారి ఈ గ్రామ సభల ద్వారా మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్, ఎంపీడీఓ మంజుల, మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి, ఎంపీఓ పద్మ, ఏపీఎం యాదయ్య, ఏఈలు కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, చంద్రప్రకాష్ రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్ రావు, సివిల్ సప్లై ఆర్ఐ రావుల సైదులు గౌడ్ పంచాయితీకార్యదరులు సతీష్ పాల్గొన్నారు



# కొద్ది పాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలి.

జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది)



ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్, మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరలుగా రోడ్డు ప్రమాదాలు జరిగిన స్థలంలో ప్రమాదాల నివారణలో బాగంగా %చీ౨-44, చీ౨%-161 మరియు %చీ౨-765ణ% పై అధిక వేగంతో వచ్చే వాహనాలను గుర్తించి వాటి వేగన్ని రికార్డు చేసి భారీ జరిమానా విధించబడుతుంది అని అన్నారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదు మరియు అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు. వాహనాలు నడిపినప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ దరించాలి. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు అప్పజెప్పవద్దని హెచ్చరించరు. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. కొందరు వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తీసివేసి రోడ్లపై తిరుగుతున్నారు అట్టి వాహనాలను సిజ్జు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై గారి పర్యవేక్షణలో వాహనాల తనిఖీ చేయబడుతుంది. ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని అన్నారు. ఇన్సూరెన్స్ సకాలంలో చెల్లించుకోవాలి వాహనదారుడు బయటకు వెళ్లేటప్పుడు పోలీసు వారి తనిఖీల్లో వాహనం యొక్క ధ్రువపత్రాలు కలిగి ఉండాలి. వాహనదారుడు ధ్రువపత్రాలు లేనట్టయితే సంబంధిత రవాణా శాఖకు వెళ్లి తమ యొక్క వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు భద్రత లో బాగస్వామ్యులు కావాలని అన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 21 (ప్రజాగొంతుక):



ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్క అడుగు ముందుకు వేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఇందిరమ్మ సభలను వినియోగించుకోవాలని,వార్డు సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యమై అర్హులకు సం క్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు.ప్రతి వార్డ్ కార్యాలయంలో నేటి నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే సభలను వినియోగించుకొని రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డుల జరిపై కీలక ప్రకటన చేసారని,జాబితాలో పేరు రనివారు ఆందోళన చెందవద్దని నేటి నుంచి నిర్వహించే ఇందిరమ్మ సభల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వరరావు,కోటేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్తాఫ్,రెహ్మాన్, రాజు,కిట్టు, నరేష్, ప్రభు,మెయిన్,శ్రీనివాస్ గౌడ్,అంజద్,ఖాజా,ముక్తార్,మణికప్ప,రాజేష్,శంకర్ మహిళలు శిశిరేఖ,అనిత,లక్ష్మీ,శ్రీజ రెడ్డి,ప్రేమ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు..

# ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ మద్దతుగా మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్

ప్రజా గొంతుక/పోచారం మున్సిపాలిటీ 21 జనవరి 2025



మేడ్చల్ జిల్లా పోచారం పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలో కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయసమావేశంలో మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్ అసోసియేషన్ అందరికీ నా సంపూర్ణ తెలియజేస్తున్నాను ఈ ప్లాట్లు 1985లో ప్రారంభమై వెంచర్ ఏర్పాటు చేయడం జరిగింది తరువాత బిల్డర్స్ తప్పుడు పత్రాలతో 2006వ సంవత్సరంలో పాస్ పుస్తకాలు పొందడంపై అందాల చెందారు. ఈ ప్లాట్ల కోసమై కోర్టు ద్వారా గెలిచి ఇంట్లో నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఇవ్వకుండా ఇక్కడ బిల్డర్లు మమ్ములను ఇబ్బందులు పెడుతున్నారుపోచారం మున్సిపాలిటీ కొర్రెల పరిధిలోని , ఏకశిలా నగర్ లోని దాదాపు 2000 పైకి చిలుకు ప్లాట్స్ ఓనర్స్ గత 22 సంవత్సరాలుగా తప్పుడు పత్రాలతో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు వారిని నానా ఇబ్బందులు పెట్టి కోర్టు ద్వారా విజయం సాధించినప్పటికీ వారిని అడ్డుకుంటున్నారు ఈ నేపథ్యంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఒక్కొక్క రూపాయి కూడా పెట్టి పక్క రిజిస్ట్రేషన్ చేసుకున్న కూడా స్థానిక రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఆ దినంలోకి లోకి తీసుకుని ఇష్ట రాజ్యాంగ వెవరిస్తున్నారు. బాధితుల కోసం భారతీయ జనతా పార్టీ నాయకులు గౌరవ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మేడ్చల్ బిజెపి కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు బాధితులకు అండగా ఉంటూ వారికి న్యాయం జరిగే వరకూ బిజెపి పోరాటం చేస్తుందని ప్రభుత్వం అండదండలతో కొంతమంది బ్రోకర్లకు గుండాలకు బాధితుల వైపు చూస్తే ఖబర్దార్ అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ హెచ్చరించారు.

# ఎన్.హెచ్.ఎం. రాష్ట్ర యూనియన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేసిన హైదరాబాద్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.వెంకట్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):




ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ -2025 ఆవిష్కరణలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. వెంకట్ ఇనాగ్రేషన్ చేయడం జరిగింది.నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) లో గత 25 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరి లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు వీరికి ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఇవ్వవలసి ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని భవిష్యత్తులో వీరికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు సిబ్బందికి జరిగిన అన్యాయం పై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారని ప్రస్తుతం ఎన్. హెచ్.ఎం. కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పట ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులతో సమస్యల పై చర్చించి పరిష్కారం చేయాలని ఈ సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం , శ్రీమణి, శ్రీలక్ష్మి ,భార్గవి, రవి కుమార్, వసిం, ప్రకాష్, ఖలీల్, ఖాఫీల్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలి

– ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడద

/సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రభుత్వ పథకాలు గ్రామాలలో అమలు చేయాలని ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన గ్రామసభలలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, ప్రభుత్వ పథకాల అమలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, రాగిరు కిష్టయ్య అన్నారు.మంగళవారం మందోల్లగూడెం గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మందోల్లగూడెం, సింగరాయ చెరువు, తూర్పుగూడెం గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రభుత్వ పథకాలను పేదలకు అందించాలని ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజాపాలనలో అర్హులైన వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, రైతుబంధు, రైతు భరోసా మొదలగు అంశాలు అమలు అయ్యే విధంగా బాధ్యత తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల జోక్యం పెరిగి అర్హులకు కాకుండా ఇస్తానుసారంగా ప్రభుత్వ పథకాల అమలును ప్రోత్సహిస్తున్నారని దీనిపై కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండకుండా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందెల అధికారులు చొరవ చేయాలని వారు అన్నారు. స్థానికంగా కుక్కలు కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, బొమ్మలకుంట నుండి సింగరాయ చెరువులకు కాల్వ వెడల్పు చేయాలని, మందోల్లగూడెం పాఠశాల నుండి పర్యబాయి వరకు బ్యూటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బీసీ కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించి భవనాన్ని పూర్తి చేయాలని, నీల అంజయ్య ఇంటి నుండి పెద్ద కొండూరు వరకు వీటి రోడ్డు నిర్మాణం చేయాలని, ఎన్జీఆర్ఐ కుంట నుండి బీరప్ప కుంట వరకు పిల్లకాలువ నిర్మాణం చేయాలని, మందుల గూడెం ప్రైమరీ పాఠశాలలో వంటగది నిర్మించాలని, స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి, శాఖ కార్యదర్శి కొండ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, తడక మోహన్, పొట్ట శ్రీను, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు ఇట్టబోయిన శేఖర్, చిర్కఅలివేలు సప్పిడి రాఘవరెడ్డి మంద బుచ్చిరెడ్డి కస్తూరి లింగస్వామి కొండే నరసింహ యాట బాలరాజు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, పాపగల శంకరయ్య, యాట ముత్యాలు, వల్లూరి వెంకటేశం, కూరెల్ల నర్సిరెడ్డి, సప్పిడి నరేందర్ రెడ్డి, నీల అంజయ్య, పాపగళ్ళ లింగస్వామి, కొండే స్వరాజ్యం, శివ, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సభలలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా బ్యూరో భారత్ శక్తి జనవరి 21**





తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన ప్రజా పాలనలో భాగంగా మంగళవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ఆరు ఏడు వార్డులలో వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి పాల్గొని అనంతరం అర్హుల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను,పెద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26నుండి రేషన్ కార్డ్ తో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్ట నున్నారని,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అర్హుల జాబితా, నూతన రేషన్ కార్డులు వంటి వాటిని జారీ చేయడానికి అర్హులైన వారి అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, రైతుబంధు నుండి అనర్హుల జాబితాను వార్డుల వారీగా విడుదల చేయడం జరిగిందని, ఎవరైనా లబ్ధిదారులు ఉంటే మరల అప్లై చేసుకోవచ్చని, దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నామని , అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారి జాబితానూ విడుదల చేయడం జరిగిందని, ఎవరి పేరు ఆయన రాని యెడల వారు కూడా మరల అప్లై చేసుకోవచ్చు అని వారు తెలియజేశారు. 21 నుండి 24 వరకు కూడా అందుబాటులో లేని వారికి కూడా స్థానిక మున్సిపాలిటీలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి ఆ తర్వాత కూడా దరఖాస్తులు స్వీకరించనున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సులువ చంద్రశేఖర్,పగిడి నాగేంద్రబాబు,కడియాల రామకృష్ణ,వార్డు అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 41వ డివిజన్లో ప్రజా పాలన గ్రామ సభ

41వ డివిజన్ ప్రజలందరికీ హృదయ పూర్వక నమస్కారములు

41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్



లిప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):తేదీ:22-01-2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు 41వ డివిజన్ లో ని నాగమయ్య టెంపుల్ ముందు "ప్రజాపాలన గ్రామసభ" కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది.గత ప్రజాపాలన కార్యక్రమంలో "ఇందిరమ్మ ఇండ్ల" కొరకు మరియు "క్రొత్త రేషన్ కార్డులతో పాటు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులో అదనపు కుటుంబ సభ్యుల చేర్పుల" కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లలోకి అధికారులు ఎంక్వైరీ కి రాకపోయినా,ఆ లిస్టు లలో పేర్లు రాకపోయినా ఇప్పుడు బుధవారం రోజున జరిగే "ప్రజాపాలన గ్రామసభ" కార్యక్రమంలో "కొత్తగా దరఖాస్తులను అందించగలరని"కోరుచున్నాను.అంతేకాకుండా డివిజన్లో ఉన్న అర్హులైన రైతులు రైతు భరోసా మరియు రైతు కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూడా దరఖాస్తులు అందించగలరని కోరుచున్నాను.కావున 22వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ఉర్సు నాగమయ్య టెంపుల్ ముందు జరిగే అత్యంత ముఖ్యమైన "ప్రజాపాలన గ్రామసభ" కార్యక్రమానికి మన 41వ డివిజన్ లోని ప్రజలందరూ విచ్చేయగలరని కోరుచున్నాను.గమనిక:-(1) ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుతో పాటు ఇంటి యజమానురాలు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు రేషన్ కార్డును జత పరచగలరు.(2) రేషన్ కార్డు దరఖాస్తు తో పాటు ఇంటి యజమానురాలు ఆధార్ కార్డు మరియు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతపరచవలెను.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక.

## జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో, ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి

## అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు.వేపాలసింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జనవరి 21**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపాలసింగారం గ్రామం లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆర్ డి ఓ శ్రీనివాసులు తహశీల్దార్ నాగార్జున రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.రైతు భరోసావ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000/- రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15.12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రజపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని వేపల సింగారం గ్రామం లో 93 మంది ని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.నూతన రేషన్ కార్డులురేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇల్లులు ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 136 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ,సివిల్ సప్లై డి టి నాగేందర్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జనవరి 21

హుజూర్ నగర్ నియోజకవర్గంతో పాటు పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజల ప్రయాణికుల రవాణా సౌకర్యం కొరకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి లింగగిరి రోడ్డును రెండువైపులా వెడల్పు చేసి బైపాస్ రోడ్డు కూడా పూర్తి చేయడం జరిగింది. అట్టి బైపాస్ రోడ్డుకి వెళ్లడానికి ప్రధాన రహదారి శ్రీనగర్ కాలనీ నుంచి ఉన్నది. ఈమధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు తమ పేరు ప్రతిష్టల కోసం స్వలాభాల కోసం మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు శ్రీనగర్ కాలనీ ప్రధాన ముఖద్వారం వద్ద ఆర్చిని నిర్మించుటకు మంగళవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం చేసినారు. ఇట్టి ఆర్చి నిర్మాణానికి ప్రభుత్వం లోని వివిధ శాఖల అనుమతులు లేకుండానే కాలనీలో 33 అడుగుల ప్రధాన దారిలో అనధికారిక ఆర్చి నిర్మించడం వల్ల ప్రజలతోపాటు భారీ వాహనాలు లింగగిరి మూల మలుపులో బైపాస్ రోడ్డుకు తిరిగి వెళ్ళటానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నందున అట్టి అనధికారిక ఆర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో శ్రీనివాసు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీనగర్ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 21:



ఫిబ్రవరి 15న నిర్వహించునున్న గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినముగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్ డిమాండ్ చేశారు. నర్సాపూర్ లో పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గిరిజనులు సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారని ఆరోజును సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.

# చీమల పేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ...

## ఎమ్మెల్యే విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్దతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు.చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు.పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు.రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ కార్మిక సమాఖ్య అధ్యక్షులుగా కన్న కిషోర్ గౌడ్

ప్రజా గొంతుక /బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్21 జనవరి 2025




బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కు చెందిన కన్నా కిషోర్ గౌడ్ ను రాష్ట్ర తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు రాగల్ల రామన్న ఆదేశానుసారం గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ కార్మిక శాఖ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవిని తూచా తప్పకుండా నిత్యం ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు

# గ్రామసభను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సీకత్తి గూడెం గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ యొక్క గ్రామసభను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రజల సలహాలు, సూచనలతో తీసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతతో లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, కృప వసంత్, సిరిపురం శివ,శ్రీనివాస రెడ్డి, కొసరాజు రాజా ,ఆలం ఈశ్వర్, పెద్దిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం ..

అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డుల పంపిణీ చేస్తాం : కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 21 (ప్రజాగొంతుక):



అర్హులు ఎవరు ఆందోళన పడొద్దని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా హఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,సత్తార్,సయ్యద్ తహెర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# సాటి మనిషికి చేయూత

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 21/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్త గూడెం) మండలం లోని రామవరం టూ ఇంక్లైన్ ఏరియా కు చెందిన బాలిక సారియా. ప్రమాదవశాత్తు వేడి నీటిలో పడి తీవ్రంగా గాయపడింది . చిన్నారికి వైద్యం ఖర్చుల కోసం రుద్రంపూర్ జమాతే ఇస్లామి సభ్యులు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్న సాటి మనిషికి సహాయం చేయడమే నిజమైన దైవభక్తి" అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని, కులమతాలకు అతీతంగా జమాతే ఇస్లామి హింద్ విద్యా, వైద్యం కోసం సహాయం అందజేస్తుంది అని తెలిపారు. నిరుపేద కుటుంబానికి దాతలు ఎవరైనా వైద్యం కోసం సహాయం చేయాలని అనుకుంటే సంస్థ సభ్యులను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్యదర్శి రహీం, సభ్యులు అబ్దుల్ నజీర్, హఫీజ్, రబ్బానీ, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21 జనవరి 2025

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని దేవేందర్ కాలనీ




13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనిత యాదగిరి ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:00%ఖఎ% డబల్ బెడ్ రూమ్ పార్టీ ఆఫీస్ వద్ద గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది ప్రజా పాలనలోని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు పెట్టుకోగలరని డివిజన్లో ఉన్న కాలనీవాసులు అందరూ దరఖాస్తు పెట్టుకోవాలని కోరుకుంటూనమని .13వ డివిజన్ అధ్యక్షుడు గోపు రాములు తెలిపారు

# ఉపాధి హామీ పుస్తకం ఉన్న ప్రతి కుటుంబానికి ఆత్మీయ భరోసా అందించాలి ..మామిడి జగన్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



ఆత్మీయ భరోసా పెద్దలకు కాకుండా నిరుపేదలకు అందించాలని ధర్మసమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి జగన్ అన్నారు మంగళవారం గుర్రంపోడులో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వరాలు జల్లులు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 21/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(చుంచుపల్లి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులో మార్పులు చేర్పులు తొలగింపు ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన పథకాలలో లబ్ధిదారులను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఎంపిక చేసి వారి యొక్క వివరాలనుమండలంలోని రాంపురం అంబేద్కర్ నగర్ వెంకటేశ్వర కాలనీ వెంకటేశ్వర ఖని ఎం కె నగర్ ధన్బాద్ పంచాయతీలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల వివరాలను తెలిపారు. ఈ నాలుగు పథకాలలో ఎంపిక కాని అటువంటి వారి నుండి మరల దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మార్వో పి కృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినయ్ శీల శ్రీరామ్ , బి రఘుపతి ఏపిఓ, కే ఉపేందర్ పంచాయతీ సెక్రెటరీ, జి ఆనంద్ రావు స్పెషల్ ఆఫీసర్, రుద్రంపూర్ పంచాయతీ సెక్రెటరీ బి నరేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 21 (ప్రజాగొంతుక): లి దశదిన కర్మ

శ్రీ.శే.వి.కె త్రివేణి గారు జనవరి 11 శనివారం నాడు స్వర్గస్తులైనారు.గురువారం, 23 జనవరి 2025 న




దశదిన కర్మ జరుగును, కావున తామెల్లరు విచ్చేసి మా అక్క గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.మధ్యాహ్నం 12 : 30 అన్న ప్రసాదం.

కార్యస్థలం

నవీన్ ఇంటి వద్ద జరుగును

ఇట్లు కుమారుడు రాఘవేంద్ర,

కూతురు : చాముండేశ్వరి, తమ్ముడు వి.నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు మరియు బంధువులు



# కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల జారీ...

రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ : పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 21 (ప్రజాగొంతుక):

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి సద్వినియోగం చేసుకోవాలి ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలు కై మంగళవారం చందానగర్ , మియాపూర్ డివిజన్ ల పరిధిలోని వార్డ్ కార్యాలయంలో జరిగిన వార్డ్ సభ కార్యక్రమంలో ఆయా డివిజన్ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , డీసీ మోహన్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుంది. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారు అని , ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారూ,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అర్హులైన ,నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందుతాయి అని ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది అని , గ్రామ, మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జాబితాలను సిద్ధం చేస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభ

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి( నవీన్ )వరంగల్ తూర్పు మున్సిపల్ పరిధిలోని 41వ డివిజన్ ఎస్సీ కాలనీలో



41వ డివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:00 గంటలకు నాగమయ్య టెంపుల్ వద్ద గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలనలోని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు పెట్టుకోగలరని డివిజన్లో ఉన్న కాలనీవాసులు అందరూ దరఖాస్తు పెట్టుకోవాలని కోరుకుంటూనమని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ తెలిపారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

/నియోజకవర్గ ప్రజలకు దగ్గరుండి కంటి ఆపరేషన్లు చేయిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలో కంటిచూపుతో బాధపడుతున్న ఏ ఒక్కరు ఇబ్బంది పడొద్దంటూ ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టి విడతల వారీగా నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, మొదటి శిబిరానికి నియోజకవర్గంలో అనూహ్య స్పందన. ఒకే రోజు 1058 కి వైద్య పరీక్షలుమొదటి రోజే హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రిలో ఒకేసారి 100 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి.మరో 400 మంది కంటి ఆపరేషన్లకు సర్వం సిద్ధం చేశారు. బిజీ షెడ్యూల్లో కూడా ఎంత రాత్రి అయినా ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగిన తీరును పరిశీలించి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులను ఆత్మీయంగా పలకరించిన శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. రాజకీయం వేరు సేవ చేయడం వేరు సేవ చేయాలనుకునే వ్యక్తి అనుక్షణం తపిస్తుంటాడు. ఎంత బిజీగా ఉన్నా తనను నమ్ముకున్న ప్రజల కోసం తాపత్రయ పడుతూ ఉంటాడు. అకోవలోకే వస్తారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.కంటి చూపుతో బాధపడుతున్న తన నియోజకవర్గ ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తున్నాడు.



ప్రజా గొంతుక
బుధవారం 22 జనవరి2025

# అర్హులకు పారదర్శకంగా ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుస్తాం...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు నూతన పథకాలకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వారం పది రోజులలో వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్, బంతిని మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 26 న 100 డప్పులతో ప్రదర్శన

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలో ఈ నెల 26వ తేదీన ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 100 డబ్బులతో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా డప్పుల ప్రదర్శన అనంతరం వర్గీకరణ కోసం మద్దతు తెలిపే కళాబృందం ప్రదర్శనలో పాల్గొంటారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అందులో భాగంగానే చౌటుప్పల్ మరియు హైదరాబాదులో జరిగే డప్పుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మీసాల గణేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. చౌటుప్పల మండల అధ్యక్షులు ఉబ్బు ఉపేందర్ ప్రధాన కార్యదర్శిగా నక్క మహేష్ మాదిగ సంస్కృతి కార్యదర్శిగా బర్రె సుధాకర్ మాదిగ మునిసిపల్ అధ్యక్షులుగా బద్రి గాలయ్య మాదిగలను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్ (ఎంఆర్పిఎస్ )మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ మండల ఉపాధ్యక్షులు చిమకాండ్ల శ్రీనివాస్ మాదిగ మున్సిపల్ అద్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ సాంస్కృతిక సహాయ కార్యదర్శి పిట్ట శ్రీనివాస్ మాదిగ వి ఎచ్ పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్రె శంకర్ మాదిగ చౌటుప్పల్ మండల కళాకారులు ఉబ్బు లచ్చయ్య యాదగిరి విష్ణు మహేష్ పరశురామ్ లింగస్వామి ఐతపాక నాగరాజు నక్క ప్రసాద్ బాను బక్క బాను శంకర్ సైదుల్ నరసింహ సతీష్ సాయిలు శంకర్ వెంకటేష్ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలన

ప్రజా గొంతుక/బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21జనవరి 2025

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆమలు చేయనున్న సంక్షేమ పథకాలైన నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేయుటకు నిమిత్తం ప్రభుత్వం వారి ఆదేశానుసారం వార్డు సభలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రభుత్వ ఆదేశానుసారం మన బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో రేపు అనగా 22.01.2025 బుధవారం ఉదయం 08:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు

వార్డ్ నెం. 11 లో హేమనగర్ కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 12 లో అంబేద్కర్ నగర్ అంగన్వాడీ సెంటర్
వార్డ్ నెం. 13 లో రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 14 పద్మావతి కాలనీ కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 15 లో బొల్లిగూడెం కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 16 లో బి ఎల్ నగర్ కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 17 లో ఎన్ ఎల్ ఎన్ కాలనీ కమ్యూనిటీ హల్
వార్డ్ నెం. 18 లో ఈస్ట్ హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాల్
వార్డ్ నెం. 19 లో. కేశవ నగర్. ఓపెన్ జిమ్ సెంటర్ (హనుమాన్ దేవాలయం దగ్గర) వార్డు లో వార్డ్ సభలు నిర్వస్తున్నారు కావున కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతిఒక్కరు పాల్గొనలసిందిగా కోరుకుంటున్నాము.

ఇట్లు పోగుల నర్సింహా రెడ్డి
అధ్యక్షులు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ.
కొత్త ప్రభాకర్ గౌడ్..
గందే. విశ్వేశ్వర్ గుప్తా..
ప్రధాన కార్యదర్శులు .బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ...

# జెఎంఈటిల ప్రమోషన్లలో జరిగే అన్యాయాన్ని సరిచేయాలి


సింగరేణి ఉన్నతాధికారులతో చర్చించిన గుర్తింపు సంఘం నేతలు ప్రజా గొంతుక న్యూస్ జనవరి 21/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(సింగరేణి) : కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న మైనింగ్ సూపర్వైజర్ సిబ్బందిని బదిలీలను నిలుపుదల చేసి త్వరలో ప్రారంభం కానున్న వికె-7 ఓపెన్ క్యాస్టులో సర్దుబాటు చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి జనరల్ మేనేజర్ (ఐఆర్)ను యూనియన్ ప్రతినిధు బృందం వినతిపత్రం అందించి సమస్యలను అధికారికి వివరించారు. చర్చల అనంతరం నాయకులు మాట్లాడుతూ 2016లో అప్పటి గుర్తింపు సంఘం చేసిన తప్పుడు ఒప్పందంతో జెఎంఈటిల ప్రమోషన్లలో అన్యాయం జరుగుతోందని, వీరు చేసిన ప్రమోషన్స్ ఒప్పందం కొందరికె ఉపయోగపడిందని, ప్రతి ఒక్కరికి బి గ్రేడ్ అవర్మేన్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరామన్నారు. గతంలో బదిలీపై వచ్చిన వారిని మరల కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయడం వలన వారి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యకు పరిస్కారం చూపాలన్నారు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన మైనింగ్ సిబ్బందికి సెటిలింగ్ అలవెన్సు మంజూరు చేయాలనీ కోరామని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, రమణమూర్తి, రాంగోపాల్, కిష్టాఫర్, సాయి పవన్, దార శివ తదితరులు ఉన్నారు.

# నాలుగు పథకాలు చరిత్రలో నిలుస్తాయి....

## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి, సాల్వపూర్,బసిరెడ్డిపల్లి ,ఆలింపుర్గ్రామాలలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజలతోకలిసి ,బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందని,పథకాల అమలులో భాగంగా ఈరోజు నుండి 24వ తేదీ వరకు పలు గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో గతంలో పథకాలకు దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా ఉంటే ఇప్పుడు మళ్ళీ దరఖాస్తు పెట్టుకునే అవకాశం ఉందన్నారు . ప్రజా ప్రభుత్వంలో కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, ఎండి మసూద్, జ్యోతి భాస్కర్, పలువురు నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



# ఇంటింటికి వాటర్ క్యాన్ల పంపిణీ

## శివకుమార్ ను అభినందించిన ఎమ్మెల్యే..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో కోడూరు పాండారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త కోడూరు శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ నియోజక వర్గ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ ప్రజలకు ఉచిత మంచినీటి క్యాన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, నా గ్రామ ప్రజలకు సేవా చేసుకోవడం నా అదృష్టమని, పిలవగానే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ పల్లా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కోడూరు శివకుమార్ గౌడ్ ను అభినందించారు. అలాగే తన దృష్టికి తీసుకొచ్చిన గ్రామ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసమ్మ సిద్ది రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, తాటికొండ రామంజయులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, భారీగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,నారాయణపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాళ్ళ రవి తండ్రి కాళ్ళ రామయ్య, ఇటికలపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు జెరిపోతుల అంజయ్య తల్లి గబాలసిద్దవ్వ లు మరణించడంతో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి పార్థివ దేహాలకు పూల మాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. రాగి బుచ్చిరెడ్డి తండ్రి యాదవ రెడ్డి మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్రి రమణారెడ్డి, బో డిగం చంద్రారెడ్డి ,కల్లూరి అనిల్ రెడ్డి, శశిధర్ రెడ్డి , గంధ మల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం చే అవగాహన సదస్సు

## నిర్వహించిన..పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశానుసారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో మంగళవారం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాల మీద, ప్రజలని చైతన్యం చేసేందుకు పోలీసుల కళాబృందం చే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,, గంజాయిమాధక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రభుత్వానికి మనమంతా బాధ్యత గల పౌరులుగా పూర్తి స్థాయిలో సహకారం అందజేయాలని మనమంతా యూనిఫామ్ వేయని పోలీసు లాగా డ్రగ్స్, మాదక ద్రవ్యాలు అరికట్టడానికి కృషి చేయాలని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభవాల గురించి మనం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు వివరించాలని, మనకు తెలిసిన వారిలో ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు,పోలీసులకి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోపాల్ నగర్ లో

## ఉచిత మెడికల్ క్యాంపునిర్వహణ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలోని గోపాల్ నగర్ గ్రామంలో ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించి మెడిసిన్స్ ఉచితంగా అందించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించిన మంగళపల్లి కృష్ణమూర్తికి ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్, గుర్రపు బాలరాజు ,పర్వతం మధు ప్రసాద్ ,పస్తాం పోచయ్య, చింతల కరుణాకరు ,వల్లాల సత్యనారాయణ, వద్ది ఎల్లయ్య, వల్లాల శీను ,నీల నవీన్, మచ్చ నరేందర్, పెండెం నాగేష్ , భేతి కృష్ణమూర్తి, గుండా కేశవులు, సత్యనారాయణ ,మచ్చ నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# 16 లక్షల వైద్యం ఉచితంగా అందించిన నీలిమ హాస్పిటల్.....

## ఎమ్మెల్యే పల్లాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ సర్పంచ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కంసాని ఎల్లారెడ్డితను కిడ్నీ లివర్ ఇన్ఫెక్షన్ ప్రాబ్లం తో , రక్త కణాలు తక్కువ అయ్యి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీలిమ హాస్పిటల్లో గత 20 రోజుల క్రితం ఎమర్జెన్సీలో చేరడం జరిగింది. చేరిన రెండు రోజుల తర్వాత ఆరోగ్య పరిస్థితి విషమించి,వెంటిలేటర్ దశకు చేరుకున్నాడు.అట్టి వెంటిలేటర్ లో 12 రోజులుఉన్నాడు.డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సుగుణాకర్ రెడ్డి తో పలుమార్లు ఫోన్లో మెరుగైన వైద్యం అందించాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఎల్లారెడ్డి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి.జనరల్ వార్డుకు షిఫ్ట్ అయ్యారు. 18 రోజుల నుంచి మెరుగైన వైద్యం అందించినందుకు 16 లక్షల రూపాయల బిల్లు అయినది.రూపాయి ఖర్చు లేకుండా ఎల్లారెడ్డి కి వైద్యం అందించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి, అనునిత్యం రోజు సొంత మనిషిలా చూసుకొని వైద్యం అందించిన డాక్టర్ సుగుణాకర్ రెడ్డికి, సీఈవో నీలిమ మేడం కి,సీఈవో శేఖర్ కి, నాగిరెడ్డి పల్లె బిఆర్ఎస్ కార్యకర్తల తరఫున గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈరోజు తమ విలువైన సమయాన్ని కేటాయించిఎల్లారెడ్డి ని పరామర్శించడానికి...స్వయంగా హాస్పిటల్కు వచ్చి తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొనితనకు ధైర్యాన్ని నింపిన మన ప్రియతమ ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలోమాజీ రైతుబంధు సమితి అధ్యక్షులుఇర్రి రమణ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ పెంబర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు

ప్రజా గొంతుకన్యూస్/జనగామ రూరల్:పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పెంబర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు అన్నారు.మంగళవారం పెంబర్తి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా దరఖాస్తులతో పాటు లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు.ఈ సందర్భంగా బంద్రు సిద్దులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేసుకున్నభూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈపథకం వర్తిస్తుందని వివరించారు.లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని,అర్హులైన నిరుపేదలందరికీకొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని,ఎవరైనా కొత్తగా దరఖాస్తులుఇవ్వదలచుకుంటే గ్రామ పంచాయతీ వద్ద అందజేయాలని వాటిని కూడా స్వీకరిస్తారనితెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబాల శ్రీనివాస్,గొలుసుల దుర్గాచలం(దుర్గేశ్),అంబాల సంపత్,సంకటి యాదగిరి,గొలుసుల దుర్గాచలం,బుర్రి మహేందర్,డి.మహేందర్,బండ ప్రభాకర్,మంగ శ్రీకాంత్,బస్వరాజు మల్లేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

